క్లుప్తంగా

వారాహి అమ్మవారికి పూజలు



కలువ పూల అలంకరణలో వారాహి అమ్మవారు

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతీపేటలోని రాజరాజేశ్వరీ మహాత్రిపురసుందరీ దేవీపీఠంలో వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారిని కలువ పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. పీఠం నిర్వాహకులు పెంట రామచంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో కుంకుమార్చనలు నిర్వహించారు.

జగనన్న విద్యాకానుక పంపిణీ



పోతయ్యవలసలో కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ అప్పన్న

లావేరు: మండలంలోని పోతయ్యవలస ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం జగనన్న విద్యాకానుక కిట్‌లను సర్పంచ్ కొంపెల్ల అప్పన్న పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న ఆణిముత్యాలుకు సన్మానం



విద్యార్థులతో ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న ఆణిముత్యాలను సన్మానించారు. 10వ తరగతి ఫలితాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన ముగ్గిరికి నగదు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, హెచ్ఎం టి.నారాయణమూర్తి, సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, స్కూల్ కమిటీ చైర్మన్ సత్తారు గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో ముందుకు సాగాలి



గొలివివానిపేటలో పొలంబడి నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ఖరీఫ్ వరి సాగు చేస్తున్న రైతులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని ప్రకృతి వ్యవసాయ ఎన్ఎఫ్ఏ శిక్షకులు గోవింద్ రెడ్డి అన్నారు. గొలివివానిపేటలో ప్రకృతి వ్యవసాయంలో పంటల సాగుపై మంగళవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట ప్రారంభం నుంచి చేతికి వచ్చే వరకు ప్రణాళికాబద్ధంగా రైతులు ముందుకు సాగాలన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు పూర్తిగా తగ్గించాలన్నారు. పంటల యాజమాన్య పద్ధతుల్లో మార్పులు అమలు, అధిక దిగుబడులు కీలకమని చెప్పారు. ముందుగా నవధాన్యాలను పచ్చిరొట్ట ఎరువుగా వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ లక్ష్మున్నాయుడు, లీడ్ ఫార్మర్ గొలివి రామకృష్ణ పాల్గొన్నారు.

స్వచ్ఛ సంకల్పం దిశగా గ్రామాలు



చెత్తబుట్టలు పంపిణీ చేస్తున్న సాయికుమార్

రణస్థలం: జగనన్న స్వచ్ఛ సంకల్పం దిశగా గ్రామాలు రూపాంతరం చెందుతున్నాయని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. రణస్థలం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి అధ్యక్షతన జగనన్న స్వచ్ఛ సంకల్పం చెత్తబుట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా ప్రతి గ్రామంలో సురక్షితమైన, మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలతో సేవలందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఏవో ధనుంజయరావు, ఈవోపీఆర్‌డీ ప్రభాకరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు రెడ్డి విశ్వేశ్వరరావు, చినరామినాయుడు, గొర్లె అప్పలనాయుడు, మీసాల శ్రీనివాసరావు, సుంకరి కిషోర్, టీకి బ్రహ్మాజీ, మహంతి గురునాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగదానందకారకా..!

జగన్నాథుని రథయాత్ర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. మంగళవారం ఆషాఢ శుద్ధ విదియను పురస్కరించుకొని నగరంలోని పలు జగన్నాథస్వామి ఆలయాల వద్ద సుభద్ర, బలభద్ర సమేత శ్రీజగన్నాథ స్వామిని రథంపై ఉంచి అశేష భక్తుల కోలాహలం మధ్య ఊరేగింపు సాగింది. మధ్య మధ్యలో భక్తుల ఇంటి ముందు రథాన్ని నిలిపి పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని గుజరాతీపేటలో దేవదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగన్నాథస్వామి ఆలయం, బొందిలీపురంలో ఉన్న సదావర్తి పుల హారీ తఖియామఠం వద్ద రథయాత్ర వైభవంగా జరిగింది. ఆలయాల్లోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– శ్రీకాకుళం కల్చరల్



రథం వద్ద భక్తులు



బొందిలీపురంలో జగన్నాథుని ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం



ఆకట్టుకున్న డప్పు వాయిద్యాలు



గుజరాతీపేటలో ఊరేగుతున్న జగన్నాథుడు



పాండ్రంగి వీధిలో కొలువైన జగన్నాథుడు



మొండేటివీధిలో రథయాత్ర



గార: కళింగపట్నంలో జగన్నాథుని రథయాత్ర

పార్టీలకు అతీతంగా పథకాలు

- సంక్షేమ పాలన అందిస్తున్న జగనన్నకు అండగా నిలవాలి
- గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



తామాడలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

లావేరు: సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ కోరారు. లావేరు మండలం తామాడలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి నాలుగేళ్ల పాలనలో చేకూరిన లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్‌లను కుటుంబ సభ్యులకు అందజేశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని చెప్పారు. పార్టీలకు కతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరవుతున్నాయని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా మరోసారి అండగా నిలబడి మళ్లీ సీఎంగా చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.సురేష్ కుమార్, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, వైస్ ఎంపీపీలు లుకలాపు శ్రీనివాసరావు, అలుపున రమణమ్మ, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్ బాషా, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, తామాడ మాజీ సర్పంచ్ పాలిశెట్టి మధుబాబు, మాజీ ఎంపీటీసీ రఘుమండల కృష్ణ, ఎంపీటీసీ ఆర్.నారాయణరావు, మహిళా అధ్యక్షురాలు ఎం.విజయలక్ష్మీ, తామాడ వైఎస్సార్ సీపీ నాయకులు కొమ్ము సాయికుమార్, నడుపూరి రాంబాబు, కొమ్ము వెంకటరావు, కొమ్ము సింహాద్రినాయుడు, దండా హరీష్, కొమ్ము వెంకన్న, పాలిశెట్టి మల్లిబాబు, సిరిపురపు రామినాయుడు, పూంద్రు లక్ష్మణ, పురుషోత్తం, మారం అప్పన్న, కోరాడ ఆసిరినాయుడు, రఘుమండల సోమేష్, మునకాల ఎర్రయ్య, కొమ్ము లక్ష్మీనారాయణ, ఎంకులు, గొల్లబాబు, పీఆర్, హౌసింగ్ మండల ఏఈలు ఎల్.అప్పన్న, ఎం.రమేష్, ఎంఈఓ ఎల్.ఈశ్వరరావు, వైకేపీ ఏపీఎం బి.మాధవీలత, ఉపాధి ఏపీఓ ఆర్.సత్యవతి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందనలు



యశ్వంత్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

జి.సిగడాం: ఇటీవల విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో జి.సిగడాం మండలం ఎందువ గ్రామానికి చెందిన కింజరాపు రామ్మోహన్, అరుణ దంపతుల కుమారుడు కింజరాపు యశ్వంత్ 425వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థిని ఏపీటీఎఫ్ సంఘం నాయకులు మక్క సురేష్‌కుమార్, కె.రమేష్, బెవర ఉమామహేశ్వరావు, విప్పర్తి రమణ, గ్రామస్తులు, మంగళవారం అభినందించారు.

బీమా అందజేత



చెక్ అందజేస్తున్న బ్యాంకు మేనేజర్ సునీల్‌కుమార్

రణస్థలం: జీరుపాలెం గ్రామానికి చెందిన డ్వాక్రా గ్రూపు సభ్యురాలు దుమ్ము సత్యవతి ఇటీవల అనారోగ్యంతో మరణించింది. రణస్థలం ఏపీజీవీబీ ద్వారా ప్రధాన మంత్రి బీమా వర్తించడంతో రూ. 2 లక్షలు బీమా మంజూరైంది. ఈ మొత్తాన్ని రణస్థలం ఏపీజీవీ బ్యాంకు మేనేజర్ పీవీ సునీల్ కుమార్ చేతుల మీదుగా జీరుపాలెంలో మంగళవారం భర్త అప్పన్నకు అందజేసినట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు మైలపల్లి కామరాజు తెలిపారు. బ్యాంక్ ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ ఏడాదికి రూ.436 ప్రీమియం చెల్లిస్తే ఆపద సమయంలో పనికొస్తోందని చెప్పారు. కార్యక్రమంలో జీరుపాలెం సర్పంచ్ మాగుపల్లి రాము, ఫీల్డ్ ఆఫీసర్ ఎస్‌వీఎస్ఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

నైపుణ్య విద్యకు ఎంఓయూ



ఒప్పంద కార్యక్రమంలో కళాశాల, పరిశ్రమ ప్రతినిధులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని శ్రీ వేంకటేశ్వరా ఇంజినీరింగ్ కాలేజ్ ప్రతినిధులు మంగళవారం టాలెంట్ షైన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో ఎంవోయూ (ఒప్పందం) కుదుర్చుకున్నారు. దీనిలో భాగంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, భవిష్యత్తుకు అవరమైన సూచనలు చేయటం, ప్లేస్‌మెంట్ కల్పించటం, పరిశోధనాత్మక విద్యపై దృష్టి పెడతామని కళాశాల ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌సీవీ రమణమూర్తినాయుడు, డైరెక్టర్లు డాక్టర్ బుడుమూరు శ్రీరామ్మూర్తి, బెండి రఘుకార్తీక్, టాలెంట్ షైన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో ఎం.వేణుగోపాలరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల వితరణ



చిన్నారులకు బ్యాగ్‌లు అందజేసిన ఎస్‌బీఐ ఉద్యోగులు

శ్రీకాకుళం అర్బన్: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ శ్రీకాకుళం రీజియన్ రీజినల్ సెక్రటరీ కేసీహెచ్ వెంకటరమణ ఆధ్వర్యంలో నగరంలోని శాంత కళ్యాణ్ అనురాగ నిలయంలో అనాథపిల్లలకు మంగళవారం బ్యాగులు, డిక్షనరీలు పంపిణీ చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ దివంగత నేత కామ్రేడ్ తారకనాథ్ 19వ వర్ధంతి సందర్భంగా యూనియన్ అమరావతి సర్కిల్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ ఎల్.చంద్రశేఖర్, విశాఖపట్నం మాడ్యూల్ అధినేత కామ్రేడ్ సుస్మా పిలుపు మేరకు 'యూనియన్ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ టీఆర్ఎం రాజు, రెడ్‌క్రాస్ సొసైటీ స్టేట్ వైస్ చైర్మన్ పి.జగన్మోహన్‌రావు, పెన్షనర్ ఉప్పు వీర్రాజు, స్టేట్ బ్యాంక్ రిటైర్డ్ ఆఫీసర్స్ సి.కోటేశ్వరరావు, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన



మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజా సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. సంతసీతారాంపురంలో మంగళవారం పల్లెపల్లెకు ఎంపీపీ క్యార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక సామాన్యుల జీవన ప్రమాణాల్లో అనేక మార్పులు వచ్చాయని చెప్పారు. టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీల పెత్తనంతో ఒక వర్గానికే ప్రభుత్వ పథకాలు ఇచ్చేవారని గుర్తు చేశారు. ప్రజలు గతం మర్చిపోరని, టీడీపీని, దాని తోక పార్టీలను ఓడిస్తారని ధీమా వ్యక్తం చేశారు. నిరాటంకంగా సంక్షేమ ఫలాలు అందాలన్నా, దేశంలో ఏపీ అగ్రగామి ప్రగతి సాధించాలన్నా మళ్లీ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వమే రావాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు మాడుగుల మురళీధర్‌బాబా, సర్పంచ్ దుంప అప్పాయమ్మ, నాయకులు దుంప చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్కూటీ ఢీకొని విద్యార్థికి గాయాలు

శ్రీకాకుళం క్రైమ్ : నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థికి గాయాలైనట్లు ట్రాఫిక్ ఎస్ఐ సోమశేఖరరావు అన్నారు. నందిగాం మండలం మణిగాం గ్రామానికి చెందిన గున్న రాజు అనే విద్యార్థి శ్రీకాకుళం పట్టణంలోనే ఉంటున్నాడు. తన సైకిల్‌పై సోమవారం రాత్రి సూర్యమహల్ కూడలి నుంచి జీటీ రోడ్డులో ఉన్న గ్రంథాలయానికి వెళ్తుండగా వెనుక నుంచి స్కూటీపై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి ఢీకొట్టి వెళ్లిపోయాడు. ఈ ఘటనలో రాజు చేతికి తీవ్ర గాయమైంది. బాధితుని ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శ్మశానవాటికల్లో బోరుబావులు



బోరు తవ్వకం పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ శంకర్

ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడ పంచాయతీ పెద్దకొయ్యవానిపేట, చిన్నకొయ్యవానిపేట గ్రామాల శ్మశానవాటికల్లో మంగళవారం బోరు బావుల తవ్వకం చేపట్టారు. దహన సంస్కారాల సమయంలో స్థానికులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ముద్దాడ సర్పంచ్ ముద్దాడ శంకర్ ఈ నిర్మాణాలను ప్రారంభించారు. పంచాయతీ నిధులతో పనులు చేపట్టారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు, వలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు.

'డీఎస్పీ తీరు సరికాదు'

శ్రీకాకుళం: బాలిగాంలో టీడీపీ జెండా దిమ్మను తొలగించిన ఘటనలో మాజీ మంత్రి గౌతు శివాజీని ఆ ప్రాంతంలో సందర్శించనీయకుండా నందిగాం డీఎస్పీ అడ్డుకోవటం, పోలీసులు దురుసుగా వ్యవహరించడం తగదని టీడీపీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు కూన రవికుమార్, ఎంపీ కింజరాపు రామ్మోహన్నాయుడు అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జెండా దిమ్మను ధ్వంసం చేసిన వ్యక్తులను అరెస్టు చేసి పోలీసుల చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు.

సక్రమంగా 'జగనన్న గోరుముద్ద' అమలు



విద్యార్థుల జ్ఞానాన్ని పరిశీలిస్తున్న పగడాలమ్మ

టెక్కలి రూరల్: జగనన్న గోరుముద్ద పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని టెక్కలి డిప్యూటీ ఈవో గార పగడాలమ్మ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి మానసిక, శారీరక ఎదుగుదలకు పౌష్టికాహారం అవసరమన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న గోరుముద్ద పథకంలో మార్పులు చేసి పకడ్బందీగా అమలు చేస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థికి సగ్రమంగా భోజనం అందేలా ఉపాధ్యాయులు చూడాలన్నారు. మండలంలోని నర్సింగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా రాగిజావ పంపిణీని మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నభోజన పథకం కార్మికులతో ఆమె మాట్లాడారు. రుచికరమైనా ఆహారం వండి పిల్లలకు వడ్డించాలన్నారు. జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ ఏ మేరకు చేపట్టారో ప్రధానోపాధ్యాయుడు సోమేశ్వరరావుని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరూ వీటిని వినియోగించేలా ఉపాధ్యాయులు దృష్టిసారించాలన్నారు. అనంతరం పిల్లల విజ్ఞానాన్ని పరిశీలించారు. మండల విద్యాశాఖాధికారి దాసరి నాగభూషణం ఉపాధ్యాయులు ఐ.చిన్నవాడు, ప్రమీళ, డి.పాపారావు, మల్లీశ్వరి ఉన్నారు.

జీడికి గిట్టుబాటు ధర ప్రకటించాలి

కాశీబుగ్గ: జీడి పిక్కలకు మద్దతు ధర ప్రకటించాలని రైతులు కోరారు. సీజన్ మరికొద్ది రోజుల్లో ముగియనున్న నేపథ్యంలో మంత్రి సీదిరి అప్పలరాజు జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మాకన్నపల్లి గ్రామంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద మంగళవారం రైతులు సమావేశమయ్యారు. వ్యాపారస్తులతో రైతులను సమన్వయపరిచి వెంటనే జీడిపిక్కలు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పి.కుసుమ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జీడి రైతుల సంఘం కన్వీనర్ తెప్పల అజయ్‌కుమార్, మహిళా సంఘం నాయకురాలు కుత్తుం హేమావతి, కుత్తుం జానకమ్మ, మల్లెన ఇందిరమ్మ, గేదెల సీత, రైతుకూలి సంఘం నాయకుడు గోరకల బాలకృష్ణ ఉన్నారు.

వైఎస్సార్ పశుబీమాపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ గాయత్రి

లావేరు: వైఎస్సార్ పశుబీమా పథకం పాడి రైతులకు వరం వంటిదని లావేరు పశువైద్య కేంద్రం పశు వైద్యురాలు డాక్టర్ బి.గాయత్రి అన్నారు. లావేరులో మంగళవారం వైఎస్సార్ పశుబీమాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో చాలా మంది పాడి పశువులు, గొర్రెలు, మేకలు పెంపకాలు ద్వారా జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలు, అనారోగ్య సమస్యలు, ప్రమాదాల వల్ల మూగజీవాలు మరణిస్తే పాడిరైతులు జీవనోపాధి కోల్పోతారని, అటువంటి సమయంలో బీమా పథకం ఆదుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ జి.గోపాల్, సిబ్బంది ఎం.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు యోగా తరగతులు



సమావేశంలో పాల్గొన్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు

శ్రీకాకుళం కల్చరల్: ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో పెద్దపాడు రోడ్డులోని ఏఓఎల్ కేంద్రంలో బుధవారం యోగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. కార్యక్రమంలో డాక్టర్ కె.అమ్మన్నాయుడు, సురేంద్ర, సుధారాణి, వి.సందీప్, శంకర్, గోవింద్, కల్పన, రేణుక, రాంబాబు, సుచిత్ర, లావణ్య, ఝాన్సీ, ఢిల్లీశ్వరరావు పాల్గొన్నారు. సత్యసాయి సేవా సమితి పెద్దమందిరం మొదటి అంతస్తులో యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు యోగా సాధకులు వెంకటేష్ తెలిపారు. సుమారు 30 ఏళ్లగా ఇక్కడ యోగా తరగతులు నిర్వహిస్తున్నామని, ఆసక్తి గలవారు తెల్లని దుస్తులతో ఉదయం 6 గంటలకు హాజరు కావాలని కోరారు.

లయన్స్ గవర్నర్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానం



ఆహ్వానం పలుకుతున్న క్లబ్ సభ్యులు

శ్రీకాకుళం అర్బన్: లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ కార్యాలయాన్ని 316 డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఏ.గోపాలరావు, పూర్వపు గవర్నర్ డి.రాఘవేంద్రరావు, పూర్వపు మల్టిపుల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ డీఎస్ఎస్‌వీ శర్మ మంగళవారం సందర్శించారు. నర్సీపట్నంలో వచ్చే నెలలో జరగనున్న లయన్స్‌క్లబ్ గవర్నర్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆహ్వానించారు. అనంతరం క్లబ్ అభివృద్ధిపై చర్చించారు. కార్యక్రమంలో రీజనల్ చైర్‌పర్సన్ నటుకుల మోహన్, పూర్వ అధ్యక్షుడు డాక్టర్ బాడాన దేవభూషణ్‌రావు, లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్, కార్యదర్శి టి.రాంగోపాల్, కోశాధికారి శిల్లా మనీ, సభ్యులు నటుకుల రేణుక, కిల్లి అప్పారావు, జె.భారతి, ఎం.హారతి, సీపాన రమేష్‌కుమార్, రామ్మోహన్, నటుకుల ఉషా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.